సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
శనివారం 15 మార్చి 2025 : పేజీలు 8

## వైభవంగా పెన్న పేరూరు, లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు




2 లో

# నివురుగప్పిన నిప్పు



- రైల్వేకోడూరు టీడీపీలో సమన్వయ లోపం
- కరడుగట్టిన కార్యకర్తలపై కత్తి కడుతున్న వైనం
- నిస్తేజంగా పార్టీ క్యాడర్ - గేరు మార్చి ఊపందుకుంటున్న వైఎస్సార్సీపీ
- సోషల్ మీడియా వేదికగా విమర్శలు
- చక్కదిద్దుతారా,,,చతికిల పడతారా



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ నివురుగప్పిన నిప్పులా ఉంది. నియోజకవర్గం మొత్తమ్మీద రూపానందరెడ్డి, విశ్వనాథ నాయుడు, చెంగల్రాయుడు వర్గాల మధ్య సమన్వయం లోపించింది. అక్కడక్కడా ఆధిపత్యం కోసం ఒకరినొకరు తొక్కిపెట్టడానికి కూడా వెనుకాడటం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైల్వేకోడూరు రాజకీయం చిత్రవిచిత్రమైన మార్పులకు లోనైంది. టీడీపీ పుట్టినప్పటి నుంచి తమపార్టీ అనుకుంటూ రాజకీయం చేస్తున్న కమ్మ సామాజిక వర్గాన్ని పక్కనబెట్టి ఎన్నడూ లేని విధంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముక్కా రూపానందరెడ్డికి ఆ పార్టీ అధిష్టానం నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. అదే విధంగా జనసేన పార్టీకి ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. ఇలా నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉన్న మూడు సామాజిక వర్గాల్లోనూ తనదైన ముద్ర వేసింది. ఫలితంగా మొదటిసారిగా రెడ్డి సామాజిక వర్గం ఓటు బ్యాంకును చెప్పుకోదగ్గ స్థాయిలో చీల్చగలిగారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో మునిగిపోయి ఉన్న రూపానందరెడ్డి ఇమేజ్ ఇందుకు బాగా ఉపయోగపడింది. ఇప్పుడాయన ఆ ఇమేజిని స్థిరపర్చుకోవాలని చూస్తున్నారు. ఆ క్రమంలో ఎక్కువగా తన సామాజిక వర్గానికి, మొన్నటివరకూ వైఎస్సార్సీపీలో ఉండి ఇప్పుడు టీడీపీలోకి వచ్చిన వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. మొన్నటివరకూ వైఎస్సార్సీపీలో నిరాదరణకు గురైన ఆయన ఆ అనుభవం నేర్పిన పాఠం నుంచి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. అయితే పార్టీ క్యాడరుకు ఇచ్చే ప్రాధాన్యతలో

మిగతా 2లో

**2024 ఎన్నికల వరకు టిడిపి కేడర్‌లో ఉన్న నిస్తేజం,అసంతృప్తి 2024 ఎన్నికలలో జనసేనకు టికెట్ ఇచ్చినా కూటమికి ఎవరికి టికెట్ ఇచ్చినా గెలుపు ముఖ్యం అని టిడిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి గెలుపు కోసం పనిచేసారు. ఈ గెలుపులో జనసేనా,బిజెపి కంటే టిడిపి కేడర్ పాత్రే అధికం. దీనికితోడు ఇన్చార్జిని కొత్తగా నియమించడంతో ఎన్నికలలో జోష్‌తో పని చేసిన కేడర్ ఇప్పుడు జోష్ పోయి సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తూ సొంత పార్టీ నాయకులపై తిరుగుబాటుకు సిద్ధమయ్యారు.ఇంతకీ రైల్వే కోడూరు టిడిపి లో జరుగుతున్న రచ్చను సద్దుమనిగేలా చేస్తారో లేక గాలికి వదిలేస్తారో చూడాలి,,,**

# సీనియర్స్ వర్సెస్ జూనియర్స్

- ఆ నియోజకవర్గంలో ఎవడి గోల వాడిది
- అధికార పార్టీలో లుకలుకలు
- ఆనందోత్సవంలో వైసిపి కార్యకర్తలు
- డోలాయమానంలో టిడిపి కార్యకర్తలు
- ఇది అన్నమయ్య జిల్లా లో విచిత్ర రాజకీయం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అధికార పార్టీ టిడిపి గద్దెనెక్కి సంవత్సరం కాకముందే టిడిపి పార్టీలో అటు సీనియర్లతో ఇటు టిడిపి జూనియర్ల లో లుక లుకలు ఏర్పడి రాయచోటి నియోజకవర్గం లో ఎవరి గోల వాడిదే అనే పరిస్థితి ఏర్పడింది. గతంలో రాయచోటి నియోజకవర్గం లో అనేక సార్లు ఓటమి ఎదుర్కున్న టిడిపి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కొత్త వ్యక్తికి ఎమ్మెల్యే అభ్యర్థిగా గా టికెట్ ఇచ్చి అధిష్టానం నిలబెట్టగా ఎవరు ఊహించిన విధంగా వైసీపీ కంచుకోట రాయచోటి పైన పసుపు జెండా ఎగిరింది. గతంలో టిడిపిలో వెన్నుపోటు దారులు ఎక్కువగా ఉండడంతో తరచూ ఎన్నికల్లో ఓటమి చవి చూడడంతో టిడిపి పార్టీ ని నమ్ముకున్న సామాన్య కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యేవారు అని గత చరిత్ర చెబుతుంది. చంద్రబాబు ఇది గమనించి కొత్త వ్యక్తిని శాసనసభ ఎన్నికల్లో నిలబెట్టడంతో ఎట్టకేలకు రాయచోటిలో టిడిపి పార్టీని గెలిపించుకోగలిగారు. కానీ పట్టుమని పది నెలలు గడవకముందే ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపిలో ఒంటి చేత్తో జండా పట్టుకుని కష్టపడ్డ కార్యకర్తలకు తీవ్ర నిరాశ ఎదురవుతున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతం నుంచి మేము టిడిపి వాళ్ళమని చెప్పి పార్టీని గట్టు ఎక్కించిన వారిని పక్కదోవ పట్టించేందుకు కొంతమంది సీనియర్లు తమ స్వలాభాల కోసం పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా గ్రూపు లు నడుపుతున్నారని. ఒకవేళ మంత్రి పార్టీ కోసం పని చేసిన వారు అంతా ఒకటేనని భావించి ఏదైనా చేయాలని చూస్తే మేము సీనియర్లమని చెప్పి ఆఖరి ఓటింగ్ రోజు వరకు కూడా న్యూట్రల్‌గా ఉండి ఫలితాలు వెలువడిన వెంటనే మేము పార్టీ సీనియర్ నాయకులు అని చెబుతూ కష్టపడిన వారికి ఇబ్బంది పెడుతున్నారు అని పలువురు వాపోతున్నారు. టిడిపిలో ఇటీవల చోటు చేసుకన్న ఈ తతంగం చూసి అనూష ఓటమిని చూసి చచ్చిలొట్టైన వైసీపీ పార్టీ వారు ఎగిరి గంతులు వేస్తూ రోడ్లపైకి వచ్చి ప్రత్యక్షంగా ధైర్యంగా విమర్శలు చేసే పరిస్థితి వచ్చింది. దీంతో వైసిపి వారు రాయచోటిలో మళ్లీ మాదేనని కేకలు

మిగతా 2లో

## ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



7 లో



## నేటి నుండి ఒంటిపూట బడులు




**నందలూరు మేజర్ న్యూస్:**నేటి నుండి పాఠశాలలకు ఒంటిపూట బడును నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు, మున్సిపల్ , ఎయిడెడ్, జిల్లా పరిషత్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటల వరకు పాఠశాల నడపాలని అధికారులు తెలిపారు. అలాగే 10వ తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలలో మధ్యాహ్నం ఒకటి నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలు చెప్పాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు. స్కూల్ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సగం రోజులు పాఠశాల సమయాలను కచ్చితంగా అమలు చేయాలి అని, అలాగే ఏప్రిల్ నెలలో రెండవ శనివారాన్ని పని దినంగా పరిగణించాలని, పాఠశాలలో తాగునీరు తగినంత విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని వారు సూచించారు.

## సీనియర్స్ వర్సెస్ జూనియర్స్

**(మొదటి పేజీ తరువాయి)** వేస్తు టిడిపి కార్యకర్తల పైన సవాల్ చేస్తున్నారు. అందులో వైసిపి వారికి టిడిపి సీనియర్లైన కోవర్టులు కొంతమంది సహకరిస్తుండడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోతోంది. టిడిపి కార్యకర్తలు ఏమో ఇదేమి కర్మ రా మాకు అధికారం ఉండి కూడా మౌనం వహించాల్సి వస్తుంది అని బాధపడుతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం మరియు అధికార పార్టీ యంత్రాంగం గత ఎన్నికల్లో పార్టీకోసం ఎవరు కష్టపడ్డారు వారిని గుర్తించి సమ న్యాయం చేసి 2029కి మళ్లీ టీడీపీ పార్టీని అధికారంలోకి తేవాలని పలువురు టీడీపీ శ్రేణులు కోరుకుంటున్నారు. మొత్తానికి రాయచోటిలో సీనియర్ వర్సెస్ జూనియర్ రాజకీయాలలో కోవర్టును కట్టడి చేయకపోతే మాత్రం రాబోయే రోజుల్లో టిడిపికి గడ్డు పరిస్థితి ఎదురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు.

## నివురుగప్పిన నిప్పు

**(మొదటి పేజీ తరువాయి)**టీడీపీకి, వైఎస్సార్సీపీకి చాలా స్పష్టమైన తేడా ఉందనే విషయాన్ని ఆయన విస్మరిస్తున్నారు. వైఎస్సార్సీపీలో క్యాడర్ అధినాయకత్వాన్ని అనుసరించాల్సి ఉంటే టీడీపీలో అధినాయకత్వం క్యాడరును అనుసరించి పోతుంది. ఈ పరిస్థితుల్లో క్యాడర్ మూడు ముక్కలుగా చీలిపోవడం ఎటుచూసినా ఆయనకుగానీ, పార్టీకిగాని నష్టం చేసే పరిస్థితులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఊరూరా వర్గాలను కలుపుకొని పోలేక పోయినా కనీసం ముఖ్యమైన నాయకులతోనైనా సత్సంబంధాలు నెరపాల్సిన ఆవశ్యకత నియోజకవర్గ నాయకుడిగా ఆయనపై ఉంది. ఆ విషయాన్ని గుర్తించకపోతే పార్టీ క్యాడర్ రచ్చకెక్కడం గ్యారంటీగా కనిపిస్తోంది.


**ఊపందుకుంటున్న వైఎస్సార్సీపీ**

ఎన్నికల సమయంలో టీడీపీ వ్యూహం ఫలించి వైఎస్సార్సీపీ కుదేలైపోయినా ఇప్పుడు టీడీపీలో విభేదాలు తలెత్తడంతో ఆ పార్టీకి కొంత ఊపు వచ్చింది. క్యాడర్ గేరు మార్చి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటోంది.మొన్నటి వరకు టిడిపి పార్టీ మాది అని గర్వంగా చెప్పిన వారు కూడా గెలుపు వచ్చినా ఆనందం లేదని,అసలు పార్టీ లో ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని,గత ప్రభుత్వంలో పెత్తనం చేసిన వారే ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో కూడా పెత్తనం చేస్తున్నారని,అసలు ప్రభుత్వ కార్యాలయాలలో కూడా పనులు జరగడం లేదని,అసలు కార్యకర్తలు అంటే లెక్కే లేదని,టిడిపి కి ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్న వారిపైనే తప్పుడు కేసులు నమోదు అవుతున్నాయని కేడర్ బహిరంగంగా సోషల్ మీడియా వేదికగా అధిష్ఠానం తో పాటు అందరికీ తెలిసేలా విమర్శలు గుప్పిస్తున్నారు.రెండు రోజుల క్రితం కార్యకర్తల పై కేసులు నమోదు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాకు కూడా కార్యకర్తలు సిద్ధం అయితే వారిని బుజ్జగించడానికి దూతలు రావడం,అతి త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అనేలా హామీ ఇచ్చారని తెలుస్తోంది.మొత్తానికి రైల్వే కోడూరు లో మాత్రం పరిస్థితి నివురు కప్పిన నిప్పుల ఉంది.మరి ఇప్పటికైనా పరిస్థితి చక్కబడుతుంది లేదో చూడాలి.

# తరుగుతున్న అందాలు




**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరుకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో పేదల ఊటీగా పిలవబడే తలకోన అందాలు రానురాను తరుగుతున్నాయి. కీకారణ్యం లాంటి దట్టమైన అడవిలో సహజ వృక్ష సంపద కలిగిన వృక్షాలన్నీ తరలిపోతున్నాయి. పర్యాటక కేంద్రంగా కూడా పరిసిద్ధి చెందినది. సహజ సిద్ధమైన జలపాతము అడవి మధ్యలో ప్రసిద్ధి చెందిన సిద్ధేశ్వర ఆలయం కూడా ఉన్నది. గతంలో భక్తులు పర్యాటకులు ప్రతి దినం వేల సంఖ్యలో వచ్చేవారు. ప్రస్తుతం వందల సంఖ్యలో వస్తున్నారు. 20 సంవత్సరాలకు మునుపు అటవీశాఖ వారు తరులపై నడక ను ఏర్పాటు చేశారు. భక్తులు పర్యాటకులు తలకోన అందాలపై ఆసక్తి చూపేవారు. చెట్టుకు చెట్టుకు మధ్య కంచె వంటి ఇనుప కమ్ములు వైర్లు, చెక్క కొయ్యలతో తయారుచేసి వీటిపై నడవడానికి అనుకూలంగా చేశారు. ప్రస్తుతం తరులపై నడక శిధిలా అవస్థలో ఉన్నది. కోయిలతో తయారుచేసిన కాటేజీలు, హెూటల్లు ఏర్పాటు చేశారు. చిన్న కోనేరులో విహరించుటకు రెండు బోట్లు కూడా ఏర్పాటు చేశారు. సుమారు 20 జింకలను పార్కులు ఉంచారు. ఈ తలకోన అదవిలో సుమారు 20 సినిమాలు తీశారు. తమిళనాడు కర్నాటక ఆంధ్ర రాష్ట్రాల లోని సినీ ప్రముఖులు ఇక్కడ అందాలను సహజ సిద్ధమైన ప్రకృతిని చూసి సినిమాలు తీశారు. దర్శకరత్న , నిర్మాత దాసరి నారాయణరావు ఒసే య్ రాములమ్మ పూర్తి చిత్రా న్ని తలకోన అడవిలో తీశా రు, చూడాలని ఉంది, అనే చిత్రాన్ని ప్రముఖ నటుడు చిరంజీవి నటించారు ఈ చిత్రాన్ని కూడా ఇక్కడే



చిత్రీకరించారు. తమిళనాడుకు చెందిన డైరెక్టర్ మరియు నిర్మాత తలకోన అనే పేరుతో పూర్తి నిడివి చిత్రాన్ని ఇక్కడే తీశారు.



అయితే ప్రస్తుతం సినిమాలు తీయడం పూర్తిగా నిలిపివేశారు. ప్రకృతి అందాలు కానరావడం లేదు. శ్రీ వెంకటేశ్వర స్వామి తన ధనరాజులను కొలిచి కొలిచి అలసిపోయి సేరును తలకింద పెట్టుకొని ఒక కోనలో నిద్రించడం వలన ఈ ప్రాంతాన్ని తలకోన అని పేరు వచ్చినది ప్రతీతి.



-బండలాగుడు పోటీలను ప్రారంభించిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి,,,



# వైభవంగా పెన్న పేరూరు, లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**-బండలాగుడు పోటీలను ప్రారంభించిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి,,,**

**-గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు**

**-పెన్ను పేరూరు ప్రాంత వాసులకు మౌలిక వసతులు కల్పిస్తాం.**

**-రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,,**



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారి వేడుకలను తిలకిస్తున్నారు. శుక్రవారం నాడు ముందుగా పెన్న పేరూరుకు విచ్చేసిన పార్లమెంట్ అధ్యక్షునికి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ జన సందోహంతో వేడుకలకు హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించిన అనంతరం చమర్తి మాట్లాడుతూ పెద్ద పేరూరు అభివృద్ధికి కృషి చేస్తానని, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు సహాయ



సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, ఇంత పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, స్వామివారి దయతో ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని, పెన్న పేరూరు గ్రామం మంచి గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఒంటిమిట్ట మండలంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, టిడిపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ పథకాలతో పాటు అభివృద్ధి పనులను కూడా ప్రతి గ్రామానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి దిశగా పరుగులు తీస్తాం అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# మల్లూరమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

జాతర సందర్భంగా పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు ఇచ్చిన విందులలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మల్లూరమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. చిన్నమండెం మండలం మల్లూరమ్మ జాతర సందర్భంగా పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలు ఇచ్చిన విందులలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. వండాడి గ్రామంలో కదిరివాండ్లపల్లెలో సర్పంచ్ ముసల్ రెడ్డి, సీనియర్ నాయకులు రంగారెడ్డి, మల్లూరు గ్రామంలోని బెల్లంవాండ్లపల్లె లో వైఎస్ఆర్ సిపి నాయకులు బెల్లం బయారెడ్డి , ఆదర్శరైతు బయారెడ్డి, రామ్మోహన్ రెడ్డి,సుబ్బారెడ్డి, రమణా రెడ్డి లు ఇచ్చిన విందులలో శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, దేవనాథ రెడ్డి లకు ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు లభించాయి. అమ్మవారి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు,రైతులు సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీకాంత్ రెడ్డి, దేవనాథ రెడ్డి లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, కంచం రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,గాలివీడు వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, సర్పంచ్ ఉమాపతివరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి,జగన్నాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి , వెంకట్రామి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటీసీ రామచంద్రా రెడ్డి ,శివ శంకర యాదవ్, రాజారెడ్డి, జయశంకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,కృష్ణారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, లోకేశ్వర్ రెడ్డి, రమణయ్య, రమణ, మాజీ ఎంపిటీసీ వెంకట్రామిరెడ్డి, ఎంపిటీసీ రమేష్, ఉప సర్పంచ్ రమణ, రమణా రెడ్డి,రామాం జులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 16న కడప నగరంలో మాజీ సైనికుల ఆధ్వర్యంలో మహార్యాలీ

– జయప్రదం చేయాలని మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు పిలుపు




**మదనపల్లె రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ సైనికులు,సైనిక వితంతువుల సమస్యల తక్షణ పరిష్కారం కోసం ఈనెల 16వ తేది తలపెట్టిన మహార్యాలీలో పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి,కడప,అన్నమయ్య జిల్లా మాజీ సైనికులు మరియు సైనిక వితంతువుల సమస్యల పరిష్కారానికి ఈనెల 16వ తేది ఆదివారం లెఫ్టినెంట్ జనరల్ అజయ్ మిశ్రా,జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సబ్ ఏరియా మరియు బ్రిగేడియర్ రిటైర్డ్ బి.వెం కటరెడ్డి,డైరెక్టర్ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ ఈసిఎస్ హెచ్,టాస, ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కడప,జిల్లా కలెక్టర్ కడప,జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రజాక్ ల ఆధ్వర్యంలో కడప నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరం నుండి మహా ర్యాలీ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ సమావేశంలోపైన కనబరిచిన ఆఫీసర్లు,అన్నివిభాగాల నుండి రికార్డ్ ఆఫీసర్స్ పాల్గొన నున్నారని పేర్కొన్నారు.రెండు జిల్లాల్లో మాజీ సైనికులు,సైనిక వితంతువులు 5074 మంది ఉన్నారని వివరించారు. ఈ మహార్యాలీ ద్వారా ఆర్థిక, విద్య,వైద్య,పెన్షన్ తోపాటు ఇతర సమస్యలు పరిష్కరించుకోవచ్చున న్నారు.క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్మెంట్ స్టాళ్లు,పెన్షన్లకు సంబంధించిన స్టాళ్లు,స్పర్శ్ పెన్షన్లకు సంబంధించిన స్టాళ్లు,మెడికల్ క్యాంపులు జిల్లా పరిపాలన ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. ఇందులో మాజీ సైనికులు,మాజీ సైనిక వితంతువుల సమస్యలు వెంటనే పరిష్కరించబడతాయి.ఈ మహా ర్యాలీలో పాల్గొనడా నికి వచ్చే మాజీ సైనికులకు సైనిక వితంతువులకు మదనపల్లి, జమ్మలమడుగు, ముద్దనూరు, యర్రగుంట్ల,మైదుకూరు,ప్రొద్దుటూరు,పోరు మామిళ్ల, రాయచోటి, పీలేరు, పులివెందుల నుండి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మదనపల్లె పట్టణంలో నిమ్మనపల్లి సర్కిల్ వద్ద గల కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆఫీసు వద్ద నుండి ఆదివారం 16వ తేదీ ఉదయం 5:45 నిమిషాలకు రెండు బస్సులు బయలుదేరునని, మదనపల్లెలోఉన్నప్రతి ఒక్కరూ కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆఫీస్ వద్దకు 5 గంటల 45 నిమిషములకు చేరుకోవాలని కోరారు. కావున మాజీ సైనికులు తమ సమస్యల పరిష్కారానికై తరలి రావాలని పిలుపునిచ్చారు.మరిన్నివివరాలకు ప్రెసిడెంట్ కంచర్ల శ్రీనివాసులు నాయుడు సెల్:9502426333,వైస్‌ప్రెసిడెంట్‌లక్ష్మీనారాయణ,సెల్ :6360631143 జనరల్‌సెక్రెటరీఎస్.వెంకటస్వామిసెల్:8309083592, సెక్రెటరీసుబ్బరాయుడుసెల్: 9160488939లను సంప్రదించాలన్నారు.

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన చరిత్ర మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిదే

– తన బొమ్మ ముద్రణకు కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం


– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విద్యను రాజకీయం చేసిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.ఈ నెల 12న ఫీజు కూటమి ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చెల్లించలేదని వైకాపా యువత పోరుబాట నిర్వహించిన సంగతి విధితమే.వాస్తవానికి గత వైసిపి పాలనలో ఫీజు రీయింబర్స్మెంట్ రూ.4500 కోట్లు పెండింగులో పెట్టిందని,ఆ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించి విద్యార్థులకు న్యాయం చేస్తోందన్నారు.మాజీ సీఎం జగన్ అవలంబించిన విధానాలతో విద్యావ్యస్థ అస్తవ్యస్తంగా మారింద న్నారు, కూటమి ప్రభుత్వం,మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింద న్నారు.ఇటీవలే ఇంటర్మీడియట్ విద్యలో మార్పులు శ్రీకారం చుట్టేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గణితం-1,2 పేపర్లను ఒకే సబ్జెక్టుగా,బోటనీ,జువాలజీను ఒకే సబ్జెక్టుగా విధివిధానాలు తయారు చేస్తున్నారన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వం అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఫోటోను పాఠశాల బ్యాగులపై ముద్రించేందుకు రూ.1200 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు.తిరిగి తొలగించేందుకు అదనపు భారం పడుతోందన్నారు.కూటమి సర్కార్ సూపర్ సిక్స్ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు.మే,జూన్ మాసాలలో తల్లికి వందనం పథకంతోపాటు రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారన్నారు.జగన్మోహన్ రెడ్డి విధానాలతో ఏపీ ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిపోయిందని,ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్ర పరిస్థితిని చక్కదిద్దుతున్నారని కొనియాడారు.కూటమి పాలనలో సూపర్ సిక్స్ హామీల అమలుతోపాటు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాజంపేట పార్లమెంట్ నాయకులు అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల జీవితాలకు అద్దం పట్టేలా ఆ..వేదన లఘుచిత్రం

– మదనపల్లెలో శరవేగంగా లఘుచిత్ర నిర్మాణం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వయోభారంతో వుండే వయోవృద్ధులకు ఆదరణ కొరవడితే కలిగే ఆ..వేదన ఇతివృత్తంగా తెరకెక్కుతున్న లఘు చిత్రం ఆ..వేదన.!.ప్రస్తుతం మదనపల్లిలో ఆ..వేదన చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ చిత్రంలో పుర ప్రజలకు సువరిచితులైన ప్రముఖులే నటీనటులుగా తెరకెక్కుతోంది.లఘు చిత్రాలు నిర్మాణంలో అనుభవం గడించిన దర్శకులు యం. రాజేంద్ర, కె.రాజల పర్యవేక్షణలో ఆ..వేదన లఘుచిత్ర నిర్మాణం మదనపల్లిలో జరుగుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటీజన్లకు అండగా నిలుస్తూసీనియర్‌సిటిజన్స్‌వెల్ఫేర్ అసోసియేషన్‌రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లాఅధ్యక్షుడుఎన్.మునిగోపాలకృష్ణ, అయన సతీమణి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగిణి ధనలక్ష్మినిర్మాతగా లఘుచిత్రాలు నిర్మాణానికి శ్రీకారంచుట్టారు.వారుకూడఈచిత్రాల్లో నటిస్తూప్రేక్షకులప్రశంసలు అందుకుంటున్నారు.

# క్రీడా మైదానంలో ముళ్ల పొదలు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొలగింపు



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల లోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ పరిధి లో గల అరవపల్లి జిల్లా పరిషత్ క్రీడా మైదానము నందు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాదచారులకు మరియు క్రీడాకారులకు మైదానము నందు అడ్డంకిగా ఉన్నటువంటి పిచ్చి మొక్కలు మరియు ముళ్లపొదలను నందలూరు వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము సౌజన్యంతో ఉపాధి హామీ కార్మికుల ద్వారా శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ డైరెక్టర్స్ మన్నెం రామమోహన్, కుర్రా మణి యాదవ్, వాకర్స్‌క్లబ్‌సెక్రటరీ ఉప్పుశెట్టి సుధీర్, వాకర్స్ గురు ప్రసాద్, గంధం గంగాధర్, సోమిశెట్టి ప్రభాకర్, మంటి మారయ్య, జంగం శెట్టి హరి, కృష్ణ, సునీల్ రెడ్డి, నరసింహా శెట్టి, సుబ్బారెడ్డి,ఆంద్రూస్,హేమంత్ పాల్గొన్నారు.

# ఈనెల 21న సాయిలో మెగా జాబ్ మేళ

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీడాప్ మరియు జిల్లా ఉపాది కార్యాలయం యొక్క సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు మెగా ఉద్యోగా మెళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగ మేళ ఈ నెల 21వ తేదిన నిర్వహి స్తున్నారు. ఈ ఉద్యోగమేళలో టెక్ మహీంద్రా, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఇండిగో ఎయిర్లైన్స్, అడక్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆధ్య హెచ్‌ఆర్ సొల్యూషన్స్,నియోలింక్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా క్యాపిటల్, బిగ్ సి, ఫోన్ పే ఫ్లిప్ కార్ట్, అపోలో ఫార్మసీ తదితర కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. కావున జిల్లాలోని ఆసక్తి, ఉన్నటువంటి యువతీ యువకులు ఈ క్రింది ఉద్యోగా మెళను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేసారు.

# ఈనెల 16న పసుపులేటి చెన్నమ్మ ఉత్తరక్రియలు

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తల్లి పసుపులేటి చెన్నమ్మ (102) వయోభారంతో ఈనెల 6వ తేదీన మృతి చెందిన సంగతి విధితమే.ఈ సందర్భంగాశుక్రవారం ఆమె కుమారుడు పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ (ఆదివారం) ఉదయం 10.30గంటలకుచిప్పిలోనిమాస్వగృహంనందు ఉత్తరక్రియలు నిర్వహించబడనని ఆయన తెలిపారు.ఇప్పటికే పట్టణంలోని పలువురికి మాతల్లి శుభస్వీకరణ పత్రికలు అందజేసినట్లు ఆయన తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖులు,శ్రేయోభిలాషులు,మిత్రులు ఇదే తన ఆహ్వానంగా భావించి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

# భక్తిశ్రద్ధలతో జగదభి రాముని పౌర్ణమి పరిణయం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాద్రిగా పేరు ప్రఖ్యాతులు గడించిన ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు తాత్కా లికంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికను మామిడి తోరణాలతో, పచ్చటి అరటి పిలకలతో, పుష్పాలతో ముస్తాబు చేయడం జరిగింది. శ్రీ సీతారామ ఉత్సవమూర్తులను అర్చకులు నూతన వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో ,ఆభరణాలతో అద్భుతంగా అలంకరించి కళ్యాణ వేదిక పై ఆసీనులను గావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చకులు స్వస్తి పుణ్యా వాచనము, విశ్వక్సేనుని ఆరాధన, స్వామివారికి నూతన యజ్ఞోపవీత ధారణ, మధు వర్కము, జిలకర బెల్లం లగ్నఘట్టం, కంకణ ధారణ, స్వామి అమ్మవారి యొక్క వంశవృక్ష ప్రకరణము, కన్యాదానము, లోకమంతా సుభిక్షంగా ఉండేందుకు మహాసంకల్పము, మహా కలశపూజ, మాంగల్య పూజ తదితర పూజా క్రతువులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తూ ఉండడంతో పౌర్ణమి గడియల్లో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిమద్యాంత రహితుడు, నిర్గుణుడైన నీల మేఘ శ్యాముడైన శ్రీరామచంద్రస్వామి పరమ పవిత్రమైన కరముల స్పర్శతో ఆదిమద్యాంత స్వరూపిణి అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి అయిన అయోనిజ (సీతాదేవి) మెడలో కళ్యాణాన్ని తిలకించుటకు ఆలయానికి వచ్చిన భక్తుల సమక్షంలో మంగళ వాయిద్యాల, పచ్చటి మామిడి తోరణాల నడుమ అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో మాంగళ్య ధారణ గావించారు. సీతారామ పౌర్ణమి కళ్యాణాన్ని తిలకించుటకు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి





కళ్యాణంలో పాల్గొని శ్రీరామచంద్రుని పౌర్ణమి పరిణయం కనులారా వీక్షించి ముద్దులయ్యారు. జగదభిరాముని సేవలో తరించారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామసంకీర్తనలతోమిన్నంటింది. కళ్యాణ అనంతరం శ్రీసీతారామలక్ష్మణ మూలవిరాట్యులను కనులారా వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు టీటీడీ సిబ్బంది అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

# శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

– ప్రతి ఒక్క మహిళ మొబైల్‌లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి – జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్ ను ప్రవేశపెట్టిందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని కావున అన్నమయ్య జిల్లాలో ప్రతి ఒక్క మహిళ,గృహిణిలు విద్యార్థినిలు,బాలికలు వారి యొక్క మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు, డయల్ 112 నెంబర్ కు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

**శక్తి యాప్ యొక్క ముఖ్య ప్రయోజనాలు :** మహిళలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు ఈ యాప్ ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వవచ్చు అన్నారు. ఒక్క కీ నొక్కితే పోలీసులకు, కుటుంబ సభ్యులకు, లేదా స్నేహితులకు అప్రమత్తమైన సందేశం వెళ్ళిపోతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, పోలీస్ కంట్రోల్ రూమ్ మహిళ ఉన్న ప్రదేశాన్ని తక్షణమే గుర్తించి సహాయం అందించగలదు.వేధింపు, లైంగిక దాడి, ఎవరైనా శారీరకంగా హాని కలిగించినప్పుడు, మహిళలు ఈ యాప్ ద్వారా నేరాన్ని అధికారులకు తెలియ జేయవచ్చు. మహిళా హక్కులు, రక్షణ చట్టాలు, మరియు ప్రభుత్వ నిబంధనల గురించి పూర్తి వివరాలు పొందవచ్చు. మహిళలు, బాలికలు,విద్యార్థినులు,ఉద్యోగినులు, గృహిణిలు అత్య వసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు శక్తి యాప్ ద్వారా మరింత భద్రంగా ఉండగలరన్నారు. అత్యవసర సమయంలో పోలీస్ వారి యొక్క సహాయాన్ని పొందగలరని, మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ పిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, మీకు అత్యవ సరం అయినప్పుడు సిబ్బంది తక్షణమే స్పందించి డయల్ 112 కాల్స్ ను దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేస్తే పోలీసు సిబ్బ ంది సంఘటన స్థలానికి వెళ్లి వారికి తక్షణ సహాయం, సహకారం అం దిస్తారన్నారు.కావున జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు, బాలి కలు,ఉద్యోగినులు, గృహిణులు మీ యొక్క మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

# నేడు సర్వసభ్య సమావేశం

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో నేడు శనివారం ఉదయం 10:30 గంటల నుంచి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఎంపీడీవో ప్రసాద్ తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యాలయ సమావేశ భవనంలో ఈ సమావేశం నిర్వహి స్తున్నట్లు కావున మండలానికి చెందిన అన్ని శాఖ అధికారులు, తప్పకుండా హాజరయ్యి వారిశాఖల పరంగా మండలంలో సమస్యలు సభాముఖంగా తెలియజేసి ఆ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని మండల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని ప్రకటనలో తెలియజేశారు

## చౌడేశ్వరి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామం,తొగటపల్లెలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవి గుడిలో శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చౌడేశ్వరి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి తోకటపల్లి గ్రామ ప్రజలుగజమాలతోఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలోపలువురుటిడిపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని కావలి చైత్రకు బంగారు పతకం

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, 1964లో స్థాపించబడిన ఈ విద్యాసంస్థ అనేక విద్యార్థినులకు నాణ్య మైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తోంది. ఇప్పటికీ ఈ స్కూల్ స్థాపించబడి 60 సంవత్సరాలు పూర్తి అయింది. ఈ పాఠశాలలో మొదటి ప్రధానోపాధ్యాయినిగా పనిచేసిన ఆర్.పద్మావతమ్మ పాఠశాల అభివృద్ధికి 23 సంవత్సరాల పాటు ఎంతో కృషి చేశారు. ఆమె పదవి విరమణ చేసినప్పటికీ, ప్రతి ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి బంగారు పతకం అందించే సాంప్రదాయానికి తెర తీశారు.ఈ సంప్రదాయంలో భాగంగా, 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి, పాఠశాల ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని కావలి చైత్రకు శుక్రవారం ఉదయం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయిని ఫౌజియా బేగం, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బంగారు పతకం అందజేశారు.కావలి చైత్ర పీలేరు మండలం, వేపులభైలు గ్రామం, గాజులువారిపల్లి లోని ఒక సాధారణ పేద కుటుంబంలో పుట్టి, మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించింది. పట్టుదల, కృషితో 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి, పాఠశాలలో మొదటి స్థానం దక్కించు



కుంది.ఆమె తల్లిదండ్రులు కావలి సౌందర్య, కావలి రామ్మోహన్, తమ కుమార్తెప్రతిభనుగుర్తించి, ప్రోత్సహించి, బంగారు పతకం అందజేసిన ఆర్.పద్మావతమ్మకు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయిని ఫౌజియా బేగం, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోప్రధా నోపాధ్యాయినిఫౌజియా బేగం, సీనియర్ ఉపాధ్యాయినులు వై.విజయ కుమారి, జానం సుజాత, బోధన సిబ్బంది, బోధనేతల సిబ్బంది హారిక,అంజమ్మ,విద్యార్థినులు,తల్లిదండ్రులుపాల్గొన్నారు.ఈ సంద ర్భంగా,పాఠశాలబోధనాసిబ్బందిమాట్లాడుతూ,ప్రతిభగల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం తమ కర్తవ్యమని, కావలి చైత్ర లాంటి విద్యార్థినులు మరెందరో ఉత్తమ భవిష్యత్తును సాధించాలనే ఆశయం తో పాఠశాల విద్యను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.

## పాలు,పాలఉత్పత్తుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

– చిల్లింగ్ సెంటర్‌ను సందర్శించిన పీపుల్ ట్రీ స్కూల్ విద్యార్థులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీజ కంపెనీ,జైకా సంస్థల ఆధ్వ ర్యంలో విద్యార్థులకు పాలు,పాల ఉత్పత్తుల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా శు క్రవారం సిటియం చిల్లింగ్ సెంటరును పీపుల్ ట్రీ స్కూల్ మదనపల్లి విద్యార్థులు సందర్శించారు. అలాగే పిల్లలు ప్రతిరోజూ పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు.అనంతరం పిల్లలకి క్యారీ బ్యాగ్స్,బిస్కెట్లు పంపిణి చేశారు.పాలప్రాముఖ్యతరోజువారీ జీవితం లో పాలు సేవించడం వలన ఉపయోగాలు, తలసరి పాల లభ్యత గురించి వివరించారు. ఈకార్యక్రమంలో శ్రీజ కంపెనీ నిర్వాహకులు పిబ్ అధికారి శంకర్,ల్యాబ్ ఇన్‌ఛార్జ్ మనోజ్ కుమార్ రెడ్డి,అసిస్టెంట్ మంజునాథ్,నాణ్యత విభాగం అమిత్ రెడ్డి,కురబలకోట ఏరియా మేనేజర్ కృష్ణప్ప,వాల్మీకిపురం నారాయణ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన చమర్తి




**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం,తాళ్లపాక శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల నందు అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి సహాయంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి ద్వారా రాజంపేట ప్రాంతంలోని నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని వాటిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా శరత్ కుమార్ రాజు వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అందరిని ఆరోగ్యంపైదృష్టి మళ్లిస్తున్నారని అందుకుఆయనకు ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు.అంతకు ముందు చమర్తి జగన్ మోహన్ రాజుతో కలిసికొందూరు శరత్ కుమార్‌రాజు అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ వారిని కెవివి సత్యనారాయణ రాజు ని రవిరాజు ను శాలువాతో ఘనంగాసత్కరిం చారు. ఈకార్యక్రమంలోపలువురు ప్రముఖులు,ముఖ్య నాయకులు, డాక్టర్లు, అడ్వకేట్, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# జాతీయస్థాయి సాంకేతిక సింపోజియంలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ







**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ మూడవ సంవత్సరము చదువుతున్న ఎస్.గౌతమి ఎస్.బి. నీలవేణిలు రెండవ సంవత్సరము చదువుతున్న పి.మనోజ్ కుమార్ వి.సయ్యద్ నౌషాద్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో పోటీలో బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. కడపలోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ వారు నిర్వహించిన జాతీయ స్థాయివిద్యార్థులసాంకేతిక సింపోజియం-2025లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరచినట్లు ఆయన అన్నారు. తమ విద్యార్థులనుకరెస్పాండెంట్ డాక్టర్‌ఎన్. విజయభాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ అభినందనలు తెలియజేశారు.

# ముస్లిం నిరుపేదలకు రంజాన్ తోఫా అందించిన మైనార్టీ నాయకులు



**నందలూరు మేజర్‌న్యూస్:**రంజాన్ ఆరంభం సందర్భంగా నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ (తోట పాలెం) లోని 23 ముస్లిం మైనార్టీ నిరుపేదలకు మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మౌల, పఠాన్ మెహర్ ఖాన్ రంజాన్ తుఫా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఈ రంజాన్ తోఫా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. నందలూరు మండలంలో ప్రతి ముస్లిం కుటుంబంతో పాటు పేద ధనిక విభేదాలు లేకుండా అందరూ సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని తమ ఉద్దేశమని అన్నారు ఇదేవిధంగా మండలంలోని ప్రతి పల్లెలో రంజాన్ తోఫా కార్యక్రమాన్ని పూర్తి చేసి రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు అదేవిధంగా తమ స్నేహితులు, బంధువులు, నాయకుల సహాయ సహకారాలతో మండలంలోని ప్రతి పల్లెలో పేద కుటుంబాలను ఎంపిక చేసి వారికి పండుగకు కావాల్సినటువంటి 15 రకాల సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఈ కార్యక్రమంలో పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందజేసి వారు కూడా పాలుపంచుకోవచ్చు అని తెలిపారు.

# హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**రాజంపేట, మేజర్‌న్యూస్ :** మార్చిలోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న దృష్ట్యా బాటసారులకు దప్పిక తీర్చుటకు గాను ప్రతి సంవత్సరం కన్నా ముందుగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా ప్రతి ఏడు లాగ మంచినీటి (చల్లని మినరల్) చలివేంద్రం ఎప్పటి లాగే ఫారెస్ట్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేయడమయినది. ఈ కార్యక్రమంలో ఈ రోజు చల్లని నీరుతో పాటు 400 మందికి మజ్జిగ కూడా అరవింద్ రాజు సహకారం తో అందచేయటం జరిగింది. ఈ కార్యక్ర మంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు వెంకటరమణ, నిర్మలమ్మ, కృష్ణయ్య, శివరాజు, నరసా రెడ్డి, సుబ్బ నరసయ్య, సుబ్బరాయుడు, వెంకట సుబ్బారావు, వెంకటరామిరెడ్డి, సుబ్బారావు, చెంగయ్య, నంద కిషోర్, రాయుడు,సిద్ద లింగా రెడ్డి, అబ్దుల్లా,వెంకటేశ్ నరసింహ, చలపతి,రంగ ప్రసాద్ మొదలగు వారు పాల్గొని బాటసారులకు మజ్జిగ, చల్లని నీటిని అంద చేయడం జరిగింది.




# నేడు ఊటుకూరుకు సినీ నటుడు మంచి విష్ణు రాక





**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** శివ భక్తుడు భక్తకన్నప్ప జన్మస్థలం తాళ్లపాక అన్నమాచార్యులుఊరైనరాజంపేట మండలంఊటుకూరుకునేడు ప్రముఖ సినీ నటుడు మంచివిష్ణువస్తున్నారు.మంచివిష్ణు నటించిన నూతన చిత్రం కన్నప్ప సినిమా రిలీజ్ నేపథ్యంలో సినీ హీరో మంచు విష్ణు, చిత్ర బృందం శనివారం ఊటుకూరు లోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శివాలయాన్ని దర్శించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శివ భక్తుడు భక్తకన్నప్ప జన్మించింది ఊటుకూరులోనే అని ఇక్కడి శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి.దీంతోఇక్కడ శివాలయం ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందింది. కన్నప్ప పేరుతోసినిమారూపొందించిరిలీజ్ నేపథ్యంలోసినీహీరోమంచివిష్ణుభక్తకన్నప్పసినీ బృందంఈ ఆలయాన్ని దర్శించినట్లు తెలుస్తోంది.

# నాణ్యమైన వైద్యం అందించాలి

- యశోద హాస్పిటల్ నూతన భవనం ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి పట్టణంలోని శేఖర్ కేఫ్ ఎదురుగా డాక్టర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఏవి సులోచనలచే ఏర్పాటైన యశోద హాస్పిటల్ నూతన భవన ప్రారంభం సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వాహకులు ప్రజలకు విలువలతో కూడిన వైద్యం అందించాలన్నారు. ప్రజల ఆశీర్వాదాలే లక్ష్యంగా వైద్యం అందిచాలని కోరారు. జిల్లా కేంద్రం ఏర్పాటు తర్వాత రాయచోటిలోఆధునాతన వైద్యసేవలు ఒక్కొక్కటిగా వైద్యసేవలు అందుబాటులో వస్తుండటం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, గువ్వల జగన్ తదితరులు పాల్గొన్నారు.



# హలీం ఉపవాస దీక్షితులకు ఆరోగ్య సంరక్షిని వంటిది



**పీలేరు మేజర్ న్యూస్** : ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో ఉపవాసం ఉండే వారికి హలీం అనే ద్రవ పదార్థం ఆరోగ్య సంరక్షణీయ ఉన్నది. హలీం అనే పదార్థాన్ని 20 సంవత్సరాలుగా హైదరాబాదులో ప్రసిద్ధి చెందినది. ఇది క్రమేపి అనేక ప్రాంతాలకు విస్తరించినది. ఉపవాసం ఉన్న స్త్రీలు పురుషులు గాని ప్రతి దినం తెల్లవారి ఐదు గంటలకు కడుపునిండా భోజనం చేస్తారు. దీనిని సహెరి అంటారు . సాయంత్రం 6:30 గంటలకు ఉపవాసాన్ని విరమిస్తారు దీనిని ఇఫ్తార్ అంటారు. 13 గంటల పాటు ఉపవాసం ఉండే వ్యక్తులు ఎలాంటి ద్రవపదార్థం గానీ ఘనపదార్థం గానీ తీసుకోరు . అల్లాపై భరోసా వుంచి తమ దినచర్యలను వ్యాపారాలను చేసుకుంటూ ఉంటారు. ఒక వ్యక్తి ఐదు గంటలపాటు అన్నం ఆహార పానీయాలు లేకపోతే అల్లాడిపోతుంటారు. శరీరంలో బలహీనత ఏర్పడుతుంది. అయితే హలీం అనే పదార్థం తీసుకుంటే అత్యంత శక్తిని ఇస్తుంది. ఈ హలీం అనే పదార్థాన్ని పొట్టేలు,లేక మేకపోతు మాంసాన్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి పెద్ద దెక్షలో బాగా ఉడకబెడతారు. బాగా ఉడికిన మాంసాన్నిపెద్దపరికరంతోచిక్కటిసాంబారుల తయారు చేస్తారు. ఇందులో ఆవు నెయ్యి, బాదంపప్పు, జీడిపప్పు లాంటివాటినివేస్తారు.ఇదిఒకహల్వాలాగా తయారవు తుంది. సాయంత్రం ఇఫ్తార్ తర్వాత వీటిని తీసుకొని సేవిస్తారు.వీటిధర ఒక కప్పు 200 రూపాయలకు విక్రయి స్తుంటారు. ఇదే తరహాలో కోడి మాంసం త కూడిన హలీం కూడా తయారుచేస్తారు. వీటి ధర150రూపా యలుఉన్నది.పీలేరుపట్టణంలో పంచా యతీ కార్యాలయం ఎదుట మదనపల్లి కు చెందిన జిలాని సాహెబ్ అనే వ్యక్తి గత పది సంవత్సరములుగా హలీమ్ ను తయారుచేసి పీలేరు ప్రజలకు రుచి చూపిస్తున్నారు. ఈ సందర్భంగా జిలానిసహాయమాట్లాడుతూపీలేరులో60శాతం ముస్లింలు ఉన్నారని20మసీదులు ఉన్నా యని 40 శాతం ఉపవాసం ఉండేవారుఉన్నందునవారిఆకలిని కొంతవరకు తీర్చుటకు తక్కువధరతోహలీంనుఅమ్ముతున్నారని జిలానీ తెలిపారు.

# ఘనంగా జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




**సుండుపల్లె మేజర్ న్యూస్** : జనసేన జయకేతనం పురస్కరించుకుని జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి సర్కిల్ నందు ప్రజలందరి సమక్షంలో జనసేన జండాను ఆవిష్కరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనియులైన ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తదనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ పిఠాపురం చిత్రాడలో నిర్వహిస్తున్న జయకేతనం బహిరంగసభకు అన్నమయ్య జిల్లా నుంచి భారీ ఎత్తున పార్టీ నాయకులు జనసైనికులు వీరమహిళలు కేడర్ తో పాటు అభిమానులు సైతం వేలాదిమంది తరలివెళ్లారని ఆ సభ ద్వారా మా అధినాయకుడు చేసే ప్రసంగం ఆయన ఇచ్చే సందేహాలతో రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో ప్రజలందరికీ మరింత దగ్గరగా చేరువవ్వుతామన్నారు. అలానే జనసేనాని పవన్ కళ్యాణ్ సైద్ధాంతిక బావజాలంతో కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలకు భరోసా ఇస్తూ సమసమసమాజ స్థాపణకై పార్టీని వ్యవస్థాపించారంటూ పార్టీ ఆవిర్భావం నుంచి యెన్నో త్యాగాలు పోరాటపట్టిమంతో వడిదుడుకుల మధ్య గత సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీయే పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థులు అసెంబ్లీ లోకసభ స్థానాలలో 100% స్ట్రైక్ రేటుతో భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ సాధించలేని కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో ఎన్నడూ లేని విజయన్ని చవి చూశామంటూ పార్టీ ఆవిర్భావించిన మొదట్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సంపూర్ణ మద్దతిచ్చామంటూ తర్వాత బలంగా నిలబడ్డామని ప్రస్తుతం ప్రధాన కీలక భాగస్వామ్య పాత్రలో ప్రజలందరి ఆశీర్వదాలతో ఎన్డీయేకూటమి ప్రభుత్వం ఏర్పాటయిందన్నారు. అలానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నిఅన్నిరకాలుగాభావితరాల భవిష్యత్తుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య నీటి సంగం అధ్యక్షులు ఆనంద్ రెడ్డి జనసేన నాయకులు జగిలి ఓబులేసు షేక్ సలీమ్ విజయభాస్కర్ మంగిరి రమణయ్య గాలి వెంకటరమణ శ్రీనివాసులు కృష్ణయ్య వెంకటయ్య జనసేన కూటమి శ్రేణులు చెన్నంశెట్టి వెంకటరమణ కేశవ పెదబ్బా హరికృష్ణ బుజ్జి లోకేష్ కళ్యాణ్ మహ్మద్ కైఫ్ తదితర జనసైనికులు అభిమానులు స్థానికులు వివిధ గ్రామాల వారు మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# రేపు రాయచోటిలో ఉచిత న్యూరో వైద్య శిబిరం

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ లో గల సి ఎస్ రాజు ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఉచిత న్యూరో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తిరుపతికి చెందిన వినూత్న అడ్వాన్స్ న్యూరో అండ్ స్పైన్ సెంటర్ వైద్యులు వినూత్న, ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం తెలియజేశారు.ప్రతి నెల మొదటి ఆదివారం రాయచోటి పట్టణంలోని శ్రీకృష్ణ హాస్పిటల్‌లోన్యూరో వైద్య సేవలు అందిస్తున్న వినూత్న ప్రసాద్ రెడ్డి ఈ నెల 16 వ తేదీన ఆదివారం రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ లో గల సిఎస్ రాజు హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం ద్వారా న్యూరో వైద్య సేవలను అందించడంజరుగుతుందన్నారు.అతి తక్కువ ధరలకే రక్త పరీక్షలు నిర్వహిస్తున్న ఈ ఉచిత న్యూరోవైద్య శిబిరాన్ని రాయచోటి పట్టణంతో పాటునియోజకవర్గంలోనిప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

– భక్తులకు అన్నప్రసాద వితరణ



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలం,తుమ్మరకుంట నందు వెలసిన శ్రీలక్ష్మినరసింహస్వామి దేవ స్థానంలో కదిరి పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని విశేషంగా అలంకరించి ఉదయం 8 నుండి 10 గంటల వరకు అభిషేకం నిర్వహించి, భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ గావించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఆ లక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షాలతో పాడిపంటలు సమృద్ధిగా పండి,మా జీవితాల్లో ఆనందం రావాల న్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మరకుంట గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని పలు కార్పొరేట్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యా యులు ఎవరు ఎక్కువ అడ్మిషన్ చేస్తే వాళ్ళకి అంత డబ్బులు, జీతాలు, ప్రమోషన్లు ఇస్తామనిఉపాధ్యాయులనుప్రలోభ పెడు తున్నారని హోలీ పండుగ రోజు కూడా ప్రైవేటుటీచర్లకు కష్టాలు తప్పడం లేదన్నారు. ప్రత్యేక వాహనాల్లో ఉపాధ్యాయు లను పల్లెలకు తరలించి తక్కువ ఫీజుతో చదువులు చెప్పిస్తామని పిల్లల తల్లిదండ్రు లకు మోసపూరిత మాటలు చెప్పి పాఠశాలలో చేర్పించిన తర్వాత వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశారని ఈ విద్యా వ్యాపారాన్ని అరికట్టే వరకు పోరాడుతామ న్నారు. కావున ఈ విషయంపై లక్ష్మి స్పందిస్తూ న్యాయపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పిడిఎస్యుకోరుతోందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మండల కమిటీ నాయకులు రామ్ చరణ్, సాదిక్,పృద్ధి,హేమంత్ పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

– సిబ్బంది,వృద్ధులు,ప్రత్యేక ప్రతిభావంతుల సందడి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట వద్ద గల వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వెలుగు వృద్ధాశ్రమం నందు వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం హోలీ పండుగను చిన్నారులు మరియు వృద్ధులు ఎంతో ఉత్సాహంగా రంగులు చల్లు కుంటూ, కేరింతల నడుమ ఆటపాటలతో జరుపుకున్నారు.వెలుగు ప్రాంగణమంతా ఎన్నో రంగులతో హోలీ పండుగ సంబ రాలు అంబరాన్నంటాయి.ఇందులో భాగంగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి హోలీ పండుగ విశిష్టతను వివరించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ హోలీ అంటే రంగులని,రంగులు అంటే గుణాలని,మనం ఒకరికొకరు రంగులు చల్లుకోవడం అంటే ఒక్కొక్కరిలోనిమంచిగుణాలనిమనం స్వీకరిం చడంవ్యాపింప జేయడమని వివరించారు. వెలుగుకన్వీనర్ భాగ్యలక్ష్మి, ఈసీ మెంబెర్ యం.సుజాత,ప్రిన్సిపాల్‌లీనా కుమారి,సోషల్ వర్కర్‌యం.గీత,వార్డెన్‌యం.స్వీటీ, చిన్నా రులువృద్ధులు,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.





# టిడిపి,జనసేన మైత్రి మరింత దృఢంగా మారాలి

– టిడిపి నాయకులు నాగూర్ వలి అకాంక్ష – జనసైనికులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల మైత్రి మరింత బలపడాలని తద్వారా ఏపీ దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధి సాధించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.శుక్రవారం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసైనికులు, వీర మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వల్లి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మేధస్సు, ముందుచూపుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చురుకు తనం,ఆలోచన తోడైందన్నారు.ఇది ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖా భివృద్ధికి మంచిసంకేతమన్నారు.అదేవిధంగామదనపల్లినియో జకవర్గ ంలోఎమ్మెల్యేషాజహాన్‌బాషాటిడిపితోపాటుజనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలకు సమ ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు. ఇక పిఠాపురం నియోజ కవర్గం,చిత్రాడ వద్ద నిర్వహించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావదినోత్సవవేడుకలు అద్భుతంగా జరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా జనసైనికులతోపాటుకూటమినాయకులుహాజరయ్యారని,దీంతో సభా ప్రాంగణంలోపండుగవాతావరణం నెలకొందని ఆయన వెల్లడించారు.




# బండలాగుడు పోటీలను ప్రారంభించిన పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి

## -అధిక సంఖ్యలో లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలకు హాజరైన ప్రజలు

## -వైభవంగా నరసింహ స్వామికి పూజలు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు, ఇబ్రహీంపేట గ్రామాల సరిహద్దుల్లోని ఓబులేసు కోనలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇరు గ్రామాల ప్రజలు అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇరు గ్రామాల ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమ్మర్తి. జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఇరు గ్రామాల ప్రజలు బాణా సంచాలతో, ఆహ్వానం పలికి గజమాలతో ఆయన్ను సత్కరించి ఆలయంలోకి తీసుకువెళ్లారు. అర్చకులు లక్ష్మీ నరసింహ స్వామికి నిర్వహించే అభిషేకాల్లో, హెూమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలను ప్రారంభించడం జరిగింది. లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలను తిలకించేందుకు ఇరు గ్రామాల ప్రజలే కాకుండా మండలానికి చెందిన ప్రజలందరూ పాల్గొని స్వామికి నిర్వహించే పూజా కార్యక్రమాలను భక్తితో తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉత్సవాలను వీక్షించేందుకు ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో జగన్మోహన్ రాజు పాల్గొని స్వయంగా ఆయన భక్తులకు వడ్డించారు. బండలా గుడు పోటీలలో గెలుపొందిన వృషభరా జముల విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించారు. బండ లాగుడు పోటీలలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆదేశాల మేరకు స్థానిక పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపుల నిర్వాహణ

**- చట్టవ్యతిరేకంగా సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్న షాపుల లైసెన్సులు రద్దుచేయాలి**

**- సిపిఐ నాయకులు డిమాండ్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో వైన్ షాపులు అనుమతులు లేకున్నా సిటింగ్స్ ఏర్పాటు చేసి మందు విక్రయిస్తున్నారన్నారు. నిత్యం జన సంచారన చేసే ప్రదేశాల్లో బ్రాందీ షాపులు ఏర్పాటు చేశారని,అదే ప్రాంతంలో సిట్టింగ్ ఏర్పాటు చేసి మందు విక్రయించడం వల్ల ప్రజలకు ఇబ్బందికర వాతావరణం ఏర్పడిందన్నారు. నిత్యం విద్యార్థులు,ప్రజలు,తిరిగే ప్రదేశాలలో వైన్ షాప్స్ పెట్టారని,చుట్టుపక్కల బ్యాంకులు,హాస్పిటల్స్,సూపర్ మార్కెట్లు ఉన్నాయని,ఇలాంటి ప్రదేశంలో బ్రాందీ షాపులు సిట్టింగ్ ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మదనపల్లి పట్టణంలో 11 వైన్ షాపులు ఉన్నాయని నాలుగు బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయనీ,సిపిఐ బృందం దీనిపైన నాలుగు రోజులుగా పరిశీలన చేసిందని,చాల షాపులు సిట్టింగ్స్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. పట్టణంలో మద్యం అక్రమాలు ఈ స్థాయిలో జరుగుతున్న ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఏ మాత్రం స్పందించలేదని,పోలీస్ అధికారులకు షాప్ యజమానుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఎక్సైజ్ పోలీస్ అధికారులకు ముడుపులు ముట్టనట్టయితే ఎందుకు వైన్ షాపు యజమానులపైన చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ పోలీస్ అధికారులు స్పందించి ఈ మద్యం అక్రమాలపైన చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని,అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే బ్రాందీ షాపులు ఎదుటే ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి పార్టీ నాయకులు సూరి,దేవా,వేణుగోపాల్ రెడ్డి,సలీం తదితరులు పాల్గొన్నారు.




# ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి






**రామాపురం,మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం రామాపురం మండలం, నీలకంతరావుపేట గ్రామంలో జరిగిన దర్బార్ షావలి, మస్తాన్ వలి ల ఊరుసు ఉత్సవాల సందర్భంగా మంత్రి దర్గా నందు చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తొలుత దర్గా నందు ప్రార్థనలు నిర్వహించి అనంతరం శ్రీశ్రీశ్రీ సమర్ధ సద్గురు దర్గా మాతాజీ మహాసమాధి మందిరాన్ని సందర్శించారు. అనంతరం గోశాలను పరిశీలించారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి అర్బన్ సీఐ వెంకటచలపతి

**రాయచోటి,మేజర్ న్యూస్:** రాయచోటి అర్బన్ సిఐగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన వెంకట చలపతి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు రాయచోటి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి పలు అంశాలపై సిఐ తో చర్చించడం జరిగింది.



# శాన్వి స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




## రాజంపేటలో మినీ ఎమర్జెన్సీ హాస్పిటల్ నిర్మాణానికి కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు హామీ

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం తాళ్లపాక రోడ్డులోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్లో అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి సహాయంతో వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పాఠశాల చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా అమలాపురం కిమ్స్ మెడికల్ కాలేజీ చైర్మన్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ మాజీ ఛాన్సలర్, మాజీ ఎమ్మెల్సీ, డాక్టర్ కే వి వి.సత్యనారాయణ రాజు, డాక్టర్ పి.రవిరాజు, టిడిపి అన్నమయ్య జిల్లా పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, చేజర్ల ట్రస్ట్ చైర్మన్ చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, ఎస్ టి యు అధ్యక్షులు వై సుబ్రహ్మణ్యం రాజు, రాజంపేట మండల టిడిపి అధ్యక్షులు గన్నె నాయుడు , శాన్వి పాఠశాల ప్రిన్సిపల్ విజయనిర్మల, శాన్వి డైరెక్టర్ కె భరత్ కుమార్ రాజు, వైస్ ప్రిన్సిపల్ జయ శ్రీ లు హాజరయ్యారు. తిరుపతి వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి మేనేజర్ సౌకత్ ఆధ్వర్యంలో వైద్య బృందం హాజరై శిబిరానికి హాజరైన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. రాజంపేట చుట్టుపక్కల గ్రామాల్లో నివసిస్తున్న వృద్ధులు,మహిళల, పెద్ద ఎత్తున ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరై కంటి చికిత్సల కోసం వైద్య శిబిరంలో బారులు తీరారు. ఈ సందర్భంగా శాన్వి పాఠశాల చైర్మన్ కొండూరుశరత్ కుమార్ రాజు మాట్లాడుతూ కిమ్స్ మెడికల్ కాలేజ్ చైతన్య రాజు దేవుడు రూపంలో ఇక్కడికి వచ్చారని ఆయన సేవా కార్యక్రమాలు ఎనలేనివని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యం త్రాగునీరు తదితర సేవా కార్యక్రమాలు చేస్తూ శ్రీమంతుడిగా పేరు తెచ్చుకున్నారని చెప్పారు. చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ అడాప్ట్ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా రాజంపేట ప్రాంతంలోని నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని వాటిలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా కొండూరు శరత్ కుమార్ రాజు వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అందరినీ ఆరోగ్యం పై దృష్టి మళ్లిస్తున్నారని ఇందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల చైర్మన్ కె వి వి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రాజంపేటలో మినీ ఎమర్జెన్సీ ఆసుపత్రిని తమ ట్రస్టు ద్వారా నిర్మించేందుకు సత్వర చర్యలు చేపడతామని ఈ ఆసుపత్రి నిర్మాణం కోసం ఈరోజు స్థల పరిశీలన కూడా చేస్తామని వివరించారు. ఎందుకంటే కడప తిరుపతి మధ్యలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ మధ్యలో ఎక్కడ ఎమర్జెన్సీ ఆసుపత్రి లేదు కాబట్టి ఆ ఆసుపత్రిని తమ ఫౌండేషన్ ద్వారా నిర్మించి ప్రమాదంలో గాయపడిన వారి ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రాజంపేట మండలంలో ఇప్పటికే మూడు గ్రామాలను దత్తతకు తీసుకొని వాటిలో పారిశుద్ధ్యం వైద్యం విద్య తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అదేవిధంగా ఊటుకూరు, ములక్కాయలపల్లె , పోలీ దసరామరో నాలుగు గ్రామాలు దత్తత తీసుకోవాలని ఇక్కడ ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చారని తప్పకుండా వాటిని పరిశీలించి ఆ గ్రామాలను కూడా దత్తత తీసుకొని ఆ గ్రామాల్లో విద్య వైద్యం పారిశుద్ధ్యం తదితర సేవా కార్యక్రమాలుచేసిఅభివృద్ధి చేస్తామని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో తాము సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకెళ్లిన ఘనత కొండూరు శరత్ కుమార్ రాజకీకే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివరగా శాన్వి పాఠశాల చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజు చేతులమీదుగా అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ వారిని కెవివి సత్యనారాయణ రాజును రవి రాజును శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలనుఅందజేశారు.



# చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో వైభవంగా హోలీ వేడుకలు

– రంగులు పూసుకొని సంబరాలు చేసుకున్న చిన్నారులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా రంగులు పూసుకొని కేరింతలతో పిల్లలు మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపా ధ్యాయినీ, ఉపాధ్యాయులు సంబ రాలు చేసుకున్నారు.విధాత లాంటి దాతలకు మరియు శ్రేయోభిలాషులకు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ హోలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టసుఖాలను అధిగమించి జీవితాన్నిరంగులమయంగామార్చుకోవాలని సూ చించారు.హోలీ పండుగ ముఖ్యమైన భారతీయ పర్వదినాల్లోఒకటనిఆయనపేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలోసంస్థకోశాధికారిగిరిజమ్మాల్, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు,జనరల్ సెక్రటరీ కవిత రాణి,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సిటిఎం-1 జామియా మసీదులో నిస్సార్ అహ్మద్ ప్రత్యేక ప్రార్థనలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మదనపల్లి రూరల్ సిటిఎం-1 పంచాయతీ, జామియా మసీదు నందు శుక్రవారం జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లోమదనపల్లినియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా స్థానికులతో సమావేశమైవారియోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో శుభప్రదమైందన్నారు.ముస్లిం సోదరులు ఈ మాసమంతా కఠిన ఉపవాసం ఉండి అల్లాని ప్రార్థించడం ఎంతో పవిత్ర మైందన్నారు.ఆఅల్లాఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలనిఆకాంక్షించారు.హిందూ,ముస్లింలు సోదరభావంతో మెలగాలని తద్వారా మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,సీటీఎం-1 పంచాయతీ ఉప సర్పంచ్ మస్తాన్ సోహెల్,మదనపల్లి నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

– కమిషనర్ జీ.వి పల్లవి వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ జీవి పల్లవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణం,అడవులు,సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్షన్ -1 విభాగం జి.ఓ.యంయస్ నెం 81 జి.ఓ ప్రకారం పర్యావరణం,అటవీ మరియు వాతావరణ మార్పుల మత్రిత్వ శాఖ,న్యూఢిల్లీ భారత ప్రభుత్వం గుర్తించిన సింగల్ యూస్ ప్లాస్టికులను నిషేదిస్తు ప్లాస్టిక్ వ్యర్థల నిర్వహణ సదరు రూల్స్ 2021ని నోటిపై చేసిందన్నారు.పర్యావరణ రక్షణ చట్టం 1986 యొక్క చట్టం నెం.29లోని సెక్షన్ 23 క్రింద అందించబడిన అధికారాలను వినియో గించుకుంటూ భారత ప్రభుత్వం చట్టంలోని సెక్షన్ ప్రకారం దానిలోని అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వనికి యస్.ఓ 152 ఇ.నెం : 15 తేది : 10.02.1988 ప్రకారం అప్పగించిం దన్నారు. మన నిత్య జీవితంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించి రాబోవు తరాలకు నివాస యోగ్యమైన పరిసరాలను అందించడం మన అందరి బాధ్యత అన్నారు.ప్లాస్టిక్ వాడకం వలన అనేక క్యాన్సర్ మరియు ఇతర వ్యాదుల బారిన పడుతున్నారని మరియు ప్లాస్టిక్ వ్యర్ధము భూమిని కలుషితము పర్యవరణాన్ని కలుషితం చేస్తుందన్నారు. కావున ఇలాంటి మహమ్మారి ప్లాస్టిక్ అను భూతాన్ని తరిమికొట్టి మన భూమిని పర్యావణాన్ని మన ఆరోగ్యాన్ని కాపాడు కుందామన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని బి.కొత్తకోట పుర ప్రజలందరికీ ప్లాస్టిక్వాడ కాన్ని మానివేసి మంచి పర్యవరణాన్ని, ఆరోగ్యాన్ని మన బావి తరాలకు అందిద్దామన్నారు.అదేవిధంగా 2024-2025వ ఏడాదికి సంబందించిన ఇంటి పన్ను,నీటి పన్ను,ఖాళీ జాగా పన్ను,డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ చెల్లించి పట్టాణాభివృద్ధికి తోడ్పడాలని ప్రజలని ఆమె తెలిపారు.

# చింతకుంట అమ్మవారి తిరుణాలకు ఆర్థిక సాయం

గాలివీటి విజయ్ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి)

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లె (మం) చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీలో పూజారివాండ్లపల్లెలో వెలసిన శ్రీ చింతకుంట అమ్మ వారి తిరుణాలకు రాజంపేట నియోజకవర్గ వైసీపీ నాయకుడు గాలివీటి విజయ సాగర్ రెడ్డి 19500/- రూపాయలు ఆ గ్రామ సర్పంచ్ రామా జయచంద్ర చేతులు మీదుగా పూజారి నాగరాజాకు అందజేశారు, ఆ గ్రామ ప్రజలు అందురు కలిసిమెలసి సమస్యలు లేని విధంగా తిరుణాల జరుపుకోవాలని ఆయన సూచించారు.సర్పంచ్ జయచంద్ర మాట్లాడుతూ మా నాయకుడు విజయ సాగర్ రెడ్డి ఆలియాస్ మదన్ రెడ్డి ప్రజాసేవ చేస్తూ మా గ్రామానికి మీ సేవలు అందించిందుకు కృతజ్ఞులై ఉంటామని మా గ్రామ ప్రజల తరుపున మీకు అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ...ఈ కార్యక్రమంలో పూజారి నాగరాజా, శ్రీ కాంత్, సీనియర్ నాయకులు అగ్రం రెడ్డి, వీర నాగిరెడ్డి, రామచంద్ర రెడ్డి, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

